# Virtual Summit between Prime Minister Shri NarendraModi and Sweden's Prime Minister H.E. Mr. Stefan Löfven

March 04, 2021

---

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు స్వీడన్ ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ స్టెఫన్ లాఫ్‌వెన్ మధ్య వర్చువల్ సదస్సు

మార్చి 4, 2021

1. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 5 మార్చి 2021న కింగ్‌డమ్ ఆఫ్ స్వీడన్ ప్రధాన మంత్రి గౌరవనీయ స్టెఫన్ లాఫ్‌వెన్‌తో వర్చువల్ సదస్సును నిర్వహించనున్నారు.

2. 2015 నుంచి ఇప్పటివరకూ ఇరువురు నేతలు పరస్పరం మాట్లాడుకోవడం ఇది అయిదోసారి కానుంది. మొట్టమొదటి భారత్ నార్డిక్ సదస్సు కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2018 ఏప్రిల్‌లో స్టాక్‌హోమ్‌ను సందర్శించారు. ప్రత్యేకమైన మేక్ ఇన్ ఇండియా వారోత్సవం కోసం 2016 ఫిబ్రవరిలో స్వీడన్ ప్రధాన మంత్రి గౌరవనీయ స్టెఫన్ లాఫ్‌వెన్ భారత్‌లో పర్యటించారు. అంతక్రితం, ఇరువురు నేతలు 2015 సెప్టెంబర్‌లో ఐక్య రాజ్యసమితి (యూఎన్) జనరల్ అసెంబ్లీ సందర్భంగా కలుసుకున్నారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా నెలకొన్న పరిస్థితుల గురించి చర్చించేందుకు 2020 ఏప్రిల్‌లో ఇరువురు ప్రధాన మంత్రులూ టెలిఫోన్‌లో సంభాషించారు. దీంతోపాటు, గౌరవనీయ స్వీడన్ రాజు కార్ల్ గస్టాఫ్ మరియు రాణి సిల్వియా 2019 డిసెంబర్‌లో భారత్‌ను సందర్శించారు.

3. సహకారాత్మక ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ, బహుళపక్షవాదం మరియు నిబంధనలతో కూడిన అంతర్జాతీయ క్రమం ఆధారంగా భారత్ మరియు స్వీడన్‌ల మధ్య సుహృద్భావ ఇంకా స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి.  వాణిజ్యం మరియు పెట్టుబడులు, నవకల్పన, శాస్త్ర-సాంకేతికత అదేవిధంగా పరిశోధన మరియు అభివృద్ధి రంగాల్లో ఇరు దేశాల మధ్య సన్నిహిత సహకారం నెలకొంది. వైద్యం మరియు లైఫ్ సైన్సెస్, వాహన పరిశ్రమ, స్వచ్ఛ సాంకేతికత, రక్షణ, భారీ యంత్రపరికరాలు మరియు సామగ్రి వంటి వివిధ రంగాల్లో దాదాపు 250 స్వీడిష్ కంపెనీలు భారత్‌లో చురుగ్గా కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. సుమారు 75 భారతీయ కంపెనీలు స్వీడన్‌లో చురుగ్గా కర్యకలాపాలను కొనసాగిస్తున్నాయి.

4. ఈ సదస్సు సందర్భంగా, ద్వైపాక్షిక సంబంధాలు అన్నింటిపైనా ఇరువురు నాయకులు సమగ్రంగా చర్చలు జరపనున్నారు అలాగే కోవిడ్ తదనంతర కాలంలో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం సహా ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

**న్యూఢిల్లీ**

**మార్చి 04, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.